విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ ఆదివారం 16 మార్చి 2025 పేజీలు : 4 వెల : 2.00


## రెండోసారి కూడా నేనే సీఎం అవుతా

# చిట్ చాట్ లో సీఎం రేవంత్ రెడ్డి




రెండోసారి కూడా నేనే సీఎం అవుతా అని రేవంత్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసి ప్రజల వద్దకు వెళతానని ఆయన శాసనమండలిలో మీడియాతో ముచ్చటించిన సందర్భంలో అన్నారు.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని రేవంత్ చెప్పారు. తొలిసారి బీఆర్?ఎస్?పై వ్యతిరేకతతో ఓటేశారని, రెండోసారి తమపై నమ్మకంతో ఓటేస్తారని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తాను పనిని నమ్ముకుని ముందుకు వెళుతున్నానని, సంక్షేమ పథకాల లబ్ధిదారులే తమ ఓటర్లని సీఎం రేవంత్ అన్నారు. ఇప్పుడు ప్రజలు తనను నమ్మి మళ్లీ గెలిపిస్తారని రేవంత్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి శాయశక్తుల కృషి చేస్తానని చెప్పారు. స్టేచర్ కాదు స్టేట్ ఫ్యూచర్ తనకు ముఖ్యమని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు.తెలంగాణలో కోటి మంది మహిళలకు కచ్చితంగా లబ్ది చేకూరుస్తానని సీఎం హామీ ఇచ్చారు. మహిళలు ఇప్పుడు మాట్లాడకపోయినా ఓటు తమకే వేస్తారని సీఎం నమ్మకంగా చెప్పారు. గతంలో తాను చెప్పిందే జరిగిందని, భవిష్యత్?లో కూడా తాను చెప్పిందే జరుగుతుందని రేవంత్ చెప్పారు.జనాభా లెక్కలపై కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ అంచనాలు అడిగిందని, 2027లో జనాభా లెక్కలు నోటిఫై చేస్తారని అంటున్నారని సీఎం రేవంత్ తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలు నష్టపోకుండా ప్రయత్నిస్తున్నామని చిట్?చాట్?లో సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తొలిసారి బీఆర్?ఎస్?పై వ్యతిరేకతతో ప్రజలు తమకు ఓటేసినా, రెండోసారి తమపై ప్రేమతో ఓటు వేస్తారని సీఎం రేవంత్ చెప్పడం గమనార్హం.

## 14 నెలల్లో 56 వేల ఉద్యోగాలిచ్చాం

# ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్




కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన14 నెలల్లో 56 వేల ఉద్యోగాలిచ్చిందన్నారు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్. మండలిలో మాట్లాడిన ఆయన..తమ ప్రభుత్వం వచ్చాక నియామకాలు పకడ్బందీగా చేపట్టామన్నారు.2017లో వచ్చిన నోటిఫికేషన్ కు మొన్న నియామకపత్రం ఇచ్చామన్నారు. నోటిఫికేషన్ వచ్చాక ఏడేళ్లకు ఉద్యోగం వచ్చిందన్నారు.గత ప్రభుత్వ హయాంలో నిరుద్యోగులకు భరోసా ఇవ్వలేకపోయారని ధ్వజమెత్తారు. నోటిఫికేషన్ ఎపుడిస్తారో తెలియని పరిస్థితి ఉండేది. పదేళ్లు ఏం చేయలేనోళ్లు తమను ప్రశ్నిస్తున్నారని మండిపడ్డారు. 2014 బీజేపీ మేనిఫేస్టోలో 300లకు పై చిలుకు హామీలున్నాయి. ఎన్ని హామీలు మోదీ సర్కార్ నెరవేర్చిందని ప్రశ్నించారు. నీళ్లతో కాలేశ్వరం స్కాం చేశారు.. అడ్డగోలుగా రాష్ట్ర ఖజానాను దోచేశారని ఆరోపించారు పేపర్ లీక్ తో నియామకపత్రాలు స్కాం చేశారు. నీళ్లు,నిధులు,నియామకాల పేరుతో రాష్ట్రాన్ని దోచేశారన్నారు బల్మూరి వెంకట్.11 వేల టీచర్ పోస్టులను 50రోజుల్లో భర్తీ చేశాం. వందేండ్ల యూనివర్శిటీ చరిత్రలో దళిత వీసీని నియమించాం. యూనివర్శిటీలను గాలికొదిలేసిన చరిత్ర మీది. 22 వేట టీచర్లకు ప్రమోషన్లు 36 వేల టీచర్లకు బదిలీలో చేశాం. హాస్టల్లో డైట్ చార్జీలు పెంచాం..అంతర్జాయతీ ప్రమాణాలతో స్కూళ్లు నిర్మిస్తుం. పదేండ్లు విద్యాశాఖను గాలికొదిలేశారని మండిపడ్డారు.

# ఎర్రగట్టు వెంకన్న జాతర షురూ




హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం ఎర్రగట్టు గుట్ట వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. అలివేలు మంగమ్మ వేంకటేశ్వర స్వామివారి ఉత్సవ విగ్రహాలను హసన్ పర్తి, భీమారం గ్రామాల నుంచి రథాలపై ఊరేగింపుగా గుట్టపైకి చేర్చారు.భక్తులు దారివెంట నీళ్లు పోసి మంగళహారతులతో స్వాగతం పలికారు. అర్చకులు వేదాంత పార్థాశారదచార్యులు, ఆరుట్ల శ్రీధర్ ఆచార్యులు ఉత్సవమూర్తులను కల్యాణ మండపానికి తీసుకొచ్చారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వేడుకలకు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. చింతగట్టుకు చెందిన మధ్య ప్రదేశ్ సీనియర్ ఐఏఎస్ అధికారి నరహరి స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. రాత్రి 11 గంటలకు స్వామి వారి కల్యాణం నిర్వహించారు. రాత్రి యాదవులు ఎండ్ల బండ్లు, మేకపోతులు రథాలతో అలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్? గురుమూర్తి శివ కుమార్, పిట్టల కుమారస్వామి ,పెద్దమ్మ శ్రీనివాస్, దాడి రాజు, పిట్టల ముక్తిశ్వర్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇద్దరు కొడుకులను చంపి ఆత్మహత్య

# పిల్లలు చదవటం లేదంటూ నోట్




అతను కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలో ఉద్యోగి,మంచి జీతం, సొంతిల్లు,ఆస్తులు బాగానే ఉన్నాయి. భార్య కూడా మంచిగా చదువుకున్నది వీరికి ఇద్దరు పిల్లలు.ఒకటో తరగతి, యూకేజీ చదువుతున్నారు.ఇద్దరు పిల్లలు, భార్యతో హ్యాపీగానే సాగుతున్న జీవితం. కాకపోతే అతనిలో ఓ బాధ లోలోపల ఉన్నట్లు ఉంది.పోటీ ప్రపంచంలో నా పిల్లలు రాణించలేరని.. బాగా చదవటం లేదని భావించి.కన్న కొడుకులు ఇద్దరినీ చంపి తానూ ఉరి వేసుకుని చనిపోయాడు. ఈ ఘటన ఏపీ రాష్ట్రం పశ్చిమగోదావరి జిల్లాలో జరిగింది. షాక్ అయ్యే ఈ ఘటన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.హెూలీ పండుగ రోజు కాకినాడలోని సుబ్బారావునగర్‌లో జరిగిన ఈ దారుణం తీవ్ర విషాదాన్ని నింపింది. సర్పవరం సీఐ పెద్దిరాజు కథనం మేరకు.పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడేనికి చెందిన వానపల్లి చంద్రకిశోర్.కాకినాడ జిల్లా వాకలపూడిలోని ఓఎన్‌జీసీ కార్యాలయంలో అసిస్టెంట్ అకౌంటెంట్‌గా పని చేస్తున్నాడు. కాకినాడ సిటీలోని ఓ ఫ్లాట్‌లో నివాసం ఉంటున్నాడు. అతనికి భార్య తనూజ, ఒకటో తరగతి చదివే ఏడేళ్ల జోషిల్, యూకేజీ చదివే ఆరేళ్ల నిఖిల్ఇద్దరు పిల్లలున్నారు. వారు సరిగా చదవడం లేదంటూ ఇటీవలే పాఠశాలను మార్పించారు. హెూలీ సందర్భంగా చంద్రకిశోర్ తన భార్య, పిల్లలను తీసుకుని ఆఫీసులో జరిగే హెూలీ వేడుకలకు వెళ్లాడు. కొద్దిసేపు అక్కడ ఉన్న తర్వాత.పిల్లలకు యూనిఫాం కొలతలు తీయించడానికి టైలర్ దగ్గరకు వెళ్లి వస్తాం. నువ్వు ఇక్కడే ఉండు అంటూ పిల్లలను తీసుకుని చంద్రకిషోర్ బయటకు వెళ్లాడు. 10 నిమిషాల్లో రావాల్సిన భర్త ఎంత సేపటికీ రాకపోవటంతో ఫోన్ చేసింది భార్య తనూజ. ఫోన్ లిఫ్ట్ చేయలేదు. ఎంతసేపటికీ ఫోన్ తీయకపోవటంతో.చంద్రకిషోర్ ఆఫీసులోని తోటి ఉద్యోగులను తీసుకుని ఇంటికి వచ్చింది భార్య తనూజ. తలుపులు వేసి ఉన్నాయి.దీంతో కిటికీలో నుంచి చూడగా ఫ్యాన్ కు ఉరి వేసుకుని కనిపించాడు చంద్రకిషోర్.తలుపులు పగలగొట్టి ఇంట్లోకి వెళ్లి చూడగా.పిల్లలిద్దరూ నీళ్ల బకెట్ లో శవాలుగా కనిపించారు. ఆ ఇద్దరు పిల్లల చేతులు, కాళ్లకు తాళ్లు కట్టి ఉన్నాయి. కళ్ల ఎదుటే ఇద్దరు పిల్లలు, భర్త శవాలుగా కనిపించటంతో స్పృహ కోల్పోయింది భార్య తనూజ.ఆత్మహత్య ముందు చంద్రకిషోర్ సూసైడ్ లెటర్ రాశాడు. ఇప్పుడున్న పోటీ ప్రపంచంలో తన పిల్లలు పోటీ పడలేక పోతున్నారని.. వాళ్లు బాగా చదవలేకపోతున్నారంటూ రాశాడు. ఇలా చదివితే పిల్లలకు భవిష్యత్ లేదని.. వాళ్లు ఈ పోటీ ప్రపంచంలో బతకలేరంటూ ఈ సూసైడ్ లేఖలో రాసి ఉంది. అందుకే ఇద్దరు పిల్లలను చంపి.. చనిపోతున్నానంటూ చంద్రకిశోర్ సూసైడ్ నోటులో రాసి ఉంది. చంద్రకిషోర్ కు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేవని.చాలా ఆస్తులు ఉన్నాయని. సొంతిల్లు ఉందని.. ఆత్మహత్య చేసుకోవాల్సిన అవసరం ఏంటో అర్థం కావటం లేదని.అంత పిరికివాడు కూడా కాదంటున్నారు కుటుంబ సభ్యులు. పిల్లలు బాగా చదవకపోవటం ఏంటీ.. దానికే ఇలా ఆత్మహత్య చేసుకోవటం ఏంటో ఎవరికీ అర్థం కావటం లేదు. ఈ ఘటన కాకినాడ పట్టణంలో షాక్ కు గురి చేసింది.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## మంత్రి ఉత్తమ్‌వి పచ్చి అబద్ధాలు

# హరీష్‌రావు ఫైర్



మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు మాట్లాడారని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు ధ్వజమెత్తారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు.కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల 299 టీఎంసీల నీటి పంపకాలు చేశారని చెప్పారు. 299 టీఎంసీల నీటి వినియోగం కంటే ఎక్కువ ప్రాజెక్టులు లేవని తెలిపారు. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ చావును సీఎం రేవంత్ రెడ్డి కోరుకున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో హరీష్‌రావు చిట్‌చాట్ చేశారు. తెలంగాణ కోసం ప్రాణాలు ఫణంగా పెట్టిన కేసీఆర్ చావు కోరుకోవడం తప్పు.. అందుకే అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి స్పీచ్‌ను బహిష్కరించామని హరీష్‌రావు అన్నారు.తెలంగాణలో ప్రాజెక్టులు కట్టలేదు కాబట్టి..299 టీఎంసీల నీరు తాత్కాలికంగా కేటాయించారని హరీష్‌రావు గుర్తుచేశారు. ప్రాజెక్టులు కట్టని పాపం కాంగ్రెస్‌దేనని విమర్శించారు. ఢిల్లీకి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ వెళ్లారని.. నీటి కేటాయింపులపై చర్చించారని చెప్పారు. తెలంగాణకు అన్యాయం జరిగేలా ఎందుకు ఒప్పుకుని వచ్చారని హరీష్‌రావు ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు కోసం పీజేఆర్ కొట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పదవుల కోసం పెదవులు మూసుకున్నారని ఆరోపణలు చేశారు. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఒక్క రోజు కూడా వ్యతిరేకించలేదని.. 40 రోజులు అసెంబ్లీని స్థంభింపజేశామని గుర్తుచేశారు. తెలంగాణ కోసం తాము ఆ రోజు ఆరు మంత్రి పదవులు వదులుకున్నామని చెప్పారు. మంత్రి ఉత్తమ్ ఏపీ సీఎం చంద్రబాబు దగ్గరకు వెళ్లి భోజనం చేసి వచ్చారు.. కృష్ణ నీటిలో తెలంగాణకు అన్యాయం చేశారని హరీష్‌రావు మండిపడ్డారు.ఆ తర్వాత ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్రీశైలం ఖాళీ చేసే లాగా ద్రోహం చేశారని హరీష్‌రావు విమర్శించారు.

# ఇందిరమ్మ ఇళ్లు ఇప్పట్లో లేనట్టేనా...



**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 15 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తాము రూపొందించిన యాప్ లోనే సర్వే చేయాలని , రాష్ట్ర ప్రభుత్వాన్ని రీ-సర్వే చేయమని కోరిన కేంద్ర ప్రభుత్వం. ఇందిరమ్మ ఇళ్ల అర్హుల ఎంపికలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం భారీ షాక్ ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే గ్రామ సభల ద్వారా దరఖాస్తులు సేకరించినా , తాము రూపొందించిన మొబైల్ యాప్ ద్వారా సర్వే చేస్తేనే నిధులు ఇస్తామని తేల్చి చెప్పిన కేంద్ర ప్రభుత్వం. ఇప్పటికే జనాల్లో నమ్మకం కోల్పోతున్నామని , మళ్ళీ అన్ని లక్షల మందికి రీ-సర్వే చేయాలంటే ప్రజల్లో మాపై నమ్మకం పూర్తిగా పోతుందని వాపోయిన రాష్ట్ర ప్రభుత్వం. దీంతో ఇందిరమ్మ ఇళ్ల భారం మొత్తం రాష్ట్ర ప్రభుత్వంపైన పడనుంది. కానీ కేవలం రాష్ట్ర ప్రభుత్వ నిధులతో తాము అన్ని ఇందిరమ్మ ఇళ్లు ఎలా కట్టాలని అయోమయంలో పడ్డ రేవంత్ సర్కార్.

## ముద్ర స్కీంతో రూ.50 వేల నుంచి రూ.10 లక్షల వరకు రుణం...




**-సామాన్యులకు సైతం బ్యాంకులలో అందుబాటులో ముద్ర లోన్స్..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 15 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ముద్ర స్కీమ్‌తో రూ. 50 వేల నుంచి రూ. 10 లక్షల వరకు రుణం..వ్యాపారం చేసి మంచి ఆదాయం పొందాలనుకునేవారు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకం గురించి తెలుసుకోవాల్సిందే. కేంద్రప్రభుత్వం అందించే ముద్రా రుణం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. మీరు అన్ని ప్రభుత్వ బ్యాంకుల ద్వారా ఈ రుణాన్ని పొందవచ్చు. ఒక్క బ్యాంకులో రూ. 50వేల నుంచి రూ. 10 లక్షల వరకు రుణాలు పొందవచ్చు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను ఆయా బ్యాంకు శాఖలకు వెళ్లి సంప్రదించడం ద్వారా తెలుసుకోవచ్చును.

# శ్రీశైలం దేవస్థానం పేరుతో నకిలీ వెబ్‌సైట్



**-మోసపోతున్న మల్లన్న భక్తులు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 15 / మన వార్త జిల్లా ప్రతినిధి**

శ్రీశైలం మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోవడానికి నిత్యం వందల మంది భక్తులు వస్తూ పోతూ ఉంటారు. ఈ క్రమంలో భక్తి శ్రద్ధలతో స్వామి వారికి మొక్కులు చెల్లించు కుంటారు. శ్రీశైలానికి వచ్చే భక్తులు వసతి కోసం శ్రీశైలం దేవస్థానం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శిస్తూ ఉంటారనే విషయం తెలిసిందే. అయితే శ్రీశైలం ఆలయంలో మరో తరహా మోసం వెలుగు చూసింది. కొంతమంది కేటుగాళ్లు శ్రీశైలం మల్లన్న స్వామి దర్శనానికి వెళ్లే రెండు తెలుగు రాష్ట్రాల భక్తులను టార్గెట్ చేస్తూ శ్రీశైలం దేవస్థానం పేరుతో నకిలీ వెబ్‌సైట్ క్రియేట్ చేసి మోసాలకు పాల్పడుతున్నారు. ఈ తరుణంలో శ్రీశైలం ఆలయంలో వసతి కోసం దేవస్థానం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించే భక్తులను మోసం చేసిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. అయితే.. కొంతమంది భక్తులు శ్రీశైలం ఆలయంలో వసతి కోసం ఈ నకిలీ వెబ్‌సైట్‌ను ఆశ్రయించారు. ఈ క్రమంలో వారు కొంత డబ్బులు కూడా చెల్లించారు. దీంతో దుండగులు చేసిన పనికి తాజాగా హైదరాబాద్ , ముంబయికి చెందిన భక్తులు మోసపోయారు. డబ్బులు చెల్లించిన తర్వాత..శ్రీశైలానికి వచ్చిన అనంతరం జరిగిన మోసాన్ని భక్తులు గుర్తించారు. ఈ విషయన్ని శ్రీశైలం దేవస్థానం దృష్టికి తీసుకెళ్లడంతో నకిలీ వెబ్‌సైట్ వ్యవహారం గుట్టురట్టైంది. అయితే గతంలోనూ ఇలాంటి మోసాలు వెలుగు చూసిన సంగతి తెలిసిందే. దేవస్థానం అధికారులు ఈ మోసాలపై దృష్టి పెట్టాలని భక్తులు కోరుతున్నారు.

## ప్రతి నిరుద్యోగికి ఉద్యోగం కల్పించడమేధ్యేయంగా కల్వకుర్తి



**-నియోజకవర్గంలో5,000మందినిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు**

**మార్చ్ 15. మన వార్త ప్రతినిధి**

**టాస్క్ సి.ఓ.ఓ.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళానిర్వహించనునట్లు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. కల్వకుర్తి ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ విద్య వైద్యం ఉపాధి లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ ముందుకెళ్తుందని మార్చి 25న పట్టణంలోని సి.కె.ఆర్. ఫంక్షన్ హాలులో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఇందులో 50 కంపెనీలు పాల్గొంటాయని 5000 మంది వరకు నిరుద్యోగులు ఉద్యోగాలు పొందవచ్చని తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గంలో 18 వయస్సు నిండి శారీరక దృఢత్వంతో 60 సంవత్సరాల పైబడిన వయస్సు గలవారు కూడా జాబ్ మేళానువినియోగించుకోవచ్చని సూచించారు.వారి చదువును బట్టి వివిధ రంగాలలో ఉద్యోగం పొందవచ్చునని, చదువుకున్నవారు చదువురాని వారు కూడా వారి వారి అర్హతను బట్టి ఉద్యోగం పొందవచ్చుననిఅన్నారు.నిరుద్యోగులుఈసదవకాశాన్నివినియోగించుకోవాలని కోరారు.అనంతరం జాబ్ మేళా పోస్టర్ ని విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.


# జగదీశ రెడ్డి సస్పెన్షన్ ను నిరసిస్తూ బిఆర్ఎస్ నిరసన



**-గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణ...**

**జహీరాబాద్, మార్చి 15 (మన వార్తా):** మాజీ మంత్రి సూర్యాపేట శాసన సభ్యులు జగదీష్ రెడ్డి ని సస్పెండ్ చేయడం హేయమైనా చర్య అని జహీరాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. జగదీశ్ రెడ్డి ని సస్పెండ్ చేయడం పట్ల బిఆర్ఎస్ అధినాయకులు ఇచ్చిన పిలుపు మేరకు ఆ పార్టీ నాయకులు జహీరాబాద్ లో జాతీయ రహదారి పై ర్యాలి నిర్వహించి బస్టాండు వద్ద నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలన అని గొప్పలు చెప్పుకొంటూ, ఆరు గ్యారంటీలు ఇస్తామని ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. ప్రజల పక్షాన మాట్లాడే శాసన సభ్యుల గొంతు నొక్కడం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ శాసన సభలో ప్రజాస్వామ్య విలువలకు పాతరేస్తూ నిరాధార ఆరోపణలతో సస్పెండ్ చేయటం దారుణమని ఆగ్రహం వ్యక్తంచేశారు. అనని మాటలు అన్నట్టు ఆరోపించి అబద్ధాల ఆధారంగానే జగదీశ్ రెడ్డి ని కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెండ్ చేసిందని మండిపడ్డారు. బడ్జెట్ సమావేశాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు సభలో ఉంటే వారి ఆటలు సాగవని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అన్యాయాన్ని ప్రశ్నిస్తే కేసులు, అక్రమ అరెస్టులు, సభలో ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే గొంతు నొక్కటం, సస్పెండ్ చేయటం ఇదేనా ప్రజా పాలన అని నిలదీశారు. సస్పెన్షన్ ను వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్, ఝరాసంఘం, కోహీర్, మొగుడం పల్లి మండలాల అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, నర్సింలు, సంజీవ్ రెడ్డి, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, న్యాల్కల్ మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు బాస్కర్, పట్టణ మాజీ అధ్యక్షులు యాకుబ్, కేతకి ఆలయ మాజీ చైర్మన్ నర్సింహ గౌడ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, మాజి కౌన్సిలర్ అబ్దుల్లా, మహిళ పట్టణ అధ్యక్షురాలు మంజుల, అనుషమ్మ, బిఅర్ఎస్వి అధ్యక్షులు రాకేష్, తాజా మాజి సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ వార్డ్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామీ వారి జయంతి సందర్భముగా రైటర్ బస్తీ, కొత్తగూడెం.శ్రీ ధర్మ శాస్థా ఆలయంలో ప్రత్యేక పూజలు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 15 మన( వార్త ప్రతినిధి)**

ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి శ్రీ కనిగంటి కృష్ణమూర్తి మాట్లాడుతూ స్వామి వారికి ఉదయం నుండి వివిధ రకాల పండ్ల రసములు మరియు నెయ్యి,తేనె,పసుపు,కుంకుమ, విభూది మరియు పుష్పాభిషేకం,కనకాభిషేకం.. మొదలగు పూజలు చేయడం జరిగినది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వాటి కరుణా కటాక్షములు. పొందినారు. అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి శ్రీ కన్నెగంటి కృష్ణ మూర్తి, జక్కుల విజయ్ కుమార్,ఆలయ అర్చకులు శ్రీ అరుణానందా, భాస్కర్ శర్మ కార్యక్రమాన్ని విజయవంతంచేసినారు.

## ప్రతాప రామకృష్ణ, రెడ్డబోయిన గోపిని ఘనంగా సన్మానించిన జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల తిరుపతి



**వేములవాడ మార్చి 15 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు ప్రతాప రామకృష్ణని, నూతన రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ని బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల తిరుపతి వేములవాడ రూరల్ మండల సీనియర్ నాయకులు కార్యకర్తలతో కలసి ఘనంగా సన్మానించడం జరిగింది.. ఈ సందర్భంగా జక్కుల తిరుపతి మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి మీ సహకారంతో శక్తికి మించి పనిచేస్తామని.. రేపు సిరిసిల్ల పట్టణంలో జరగబోయే బీజేపీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరువుతున్న సందర్భంగా వేములవాడ రూరల్ బీజేపీ నాయకులు ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బీజేపీ వేములవాడ రూరల్ మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తూడి లచ్చన్నపై అభిమానం చాటుకున్న వికలాంగుల హక్కుల సాధన సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఓదెల నరేష్



**-గర్షకుర్తి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చిన తుడి లచ్చన్న పై తన కున్న అభిమానంతో స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించిన వికలాంగుడు ఓదెల నరేష్....**

**గంగాధర మండలం మార్చి 15 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్షకుర్తి గ్రామానికి చెందిన ఒక మధ్య తరగతి కుటుంబానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ తుడి లచ్చన్న మీద ప్రేమాభిమానంతో శనివారం రోజున గర్శకుర్తి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా తూడి లచ్చన్నకి ఘనంగా సన్మానించిన వికలాంగుడు ఓదెల నరేష్ కోరిన కోరికలు తీర్చే వెంకటేశ్వర స్వామి కృపా కటాక్షలతో రానున్న రోజుల్లో తూడి లచ్చన్న మంచి పదవిలో ఉండాలని వికలాంగుడు ఓదెల నరేష్ మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు....

## గర్శకుర్తి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద 1993-1994 పదవ తరగతి బ్యాచ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం




**గంగాధర మండలం మార్చి 15 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గ ర్షకుర్తి గ్రామంలో వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద గర్శకుర్తి గ్రామానికి చెందిన పదవ తరగతి బ్యాచ్(1993-1994) బ్యాచ్ కి చెందిన వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమం చేయబట్టి ఏడు సంవత్సరాలు అవుతుందని ఆ బ్యాచ్ కి చెందిన శ్రీనివాస్ తెలియజేశారు. ఇలా చేయడం చాలా సంతోషం గా ఉంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మా పదవ తరగతి బ్యాచ్ సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, నగేష్, గణేష్, బాలాజీ, కనకయ్య, కరీంనగర్ జిల్లా వికలాంగుల అధ్యక్షుడు ఓదెలు నరేష్, పాల్గొన్నారు.

## మన వార్త రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి దెబ్బేటి ప్రవీణ్ను సన్మానించిన గర్షకుర్తి

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ శ్రీనివాసరావు



**గంగాధర మండలం మార్చి 15 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న మన వార్త జిల్లా ఇంచార్జ్ దెబ్బేటి ప్రవీణ్ ను మరియు వేణ, హరీకృష్ణ, లను శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ శ్రీనివాసరావు ఆలయంలో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం లడ్డు ప్రసాదం అందజేసి స్వామివారి బ్రహ్మోత్సవాలు ఈ సంవత్సరం ఘనంగా జరుగుతున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా వికలాంగుల అధ్యక్షుడు ఓదెలు నరేష్ కూడా పాల్గొన్నారు.

## శివ కళ్యాణం పై శీత కన్ను విశ్వహిందూ పరిషత్ నాయకులు గడప కిషోర్ రావు



**వేములవాడ మార్చి 15 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** దక్షిణ కాశీగా పేరుగాంచిన తెలంగాణ రాష్ట్రములో ప్రసిద్ధిగాంచిన శ్రీపార్వతీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో శివకళ్యాణంపై ఆలయ అధికారులు శీత కన్ను ప్రదర్శిస్తున్నారు.ప్రతి సంవత్సరం శివరాత్రి తర్వాత వచ్చే పౌర్ణమి తర్వాత రోజున జరిగే "శ్రీ శివ కళ్యాణం"ప్రచారం లేక పోవడం, మామిడి తోరణాలు అరటి చెట్లు ఏర్పాట్లు లేకపోవడం,ఇతర పనులు తూ తూ మంత్రంగా జరుగుతున్నాయి. కాబట్టి అధికారులు,ప్రభుత్వం సత్వరమే మేలుకొని విస్తృత ఏర్పాట్లు చేసి భక్తులకు వసత సౌకర్యలు , త్రాగునీరు,మజ్జిక,ఉచిత ప్రసాద వితరణ,భక్తులు అందరూ కళ్యాణ వేడుకలు చూసేటట్టు ఎల్ఈడి స్క్రీన్ లతో ఏర్పాటు చేసి.. ప్రచార రథంతో పట్టణంతోపాటు పరిసర గ్రామాలలో విస్తృత ప్రచారం చేపట్టాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు గడప కిషోర్ రావు, నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ప్రచార రథాన్ని వినియోగంలోకి తేవాలని కోరారు.

## అనాథలకు పండ్లు పంచిన జ్యోతి పండాల్



**జహీరాబాద్, మార్చి15 (మన వార్తా):** తన పుట్టిన రోజును పురస్కరించుకుని అనాథలకు పండ్లు పంచారు బిజెపి సీనియర్ నాయకురాలు జ్యోతి పండాల్. పుట్టిన రోజున ఇతర ఆడంబర కార్యక్రమాలు నిర్వహించుకోక బస్టాండు, రైల్వేస్టేషన్ లో, రోడ్డు పక్కన ఉన్న అనాథల కు పండ్లు పంచి మానవత్వాన్ని చాటుకున్నారు జ్యోతి పండాల్. అనాథలతో ముచ్చటిస్తూ వారి బాగోగులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అనాథలు ఆమెకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఆశీర్వదించారు.

## వేములవాడ రాజన్న ఆలయంలో ఆదివారం నుంచి శివ కళ్యాణ మహోత్సవం



**–స్వామి వారి కల్యాణ మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి ఈవో వినోద్ రెడ్డి....**

**వేములవాడ మార్చి 15 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

రేపటి నుండి అనగా ఆదివారం ఐదు రోజులపాటు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో శివ కళ్యాణం కన్నుల పండువగా జరగనుందని శనివారం ఒక ప్రకటనలో ఈవో వినోద్ రెడ్డి తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి దివ్య కళ్యాణాన్ని తిలకించి సేవలో తరించాలని కోరారు. ఐదు రోజులపాటు ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఆలయ ఆవరణలో ప్రత్యేకమైన వేదిక ఏర్పాటు చేసి కళ్యాణం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. భక్తులు రానున్న నేపథ్యంలో అన్ని రకాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## బ్రిడ్జి త్వరితగతిన పూర్తి చేయాలని నిరసన వ్యక్తం చేసిన అఖిలపక్ష నాయకులు




**గంభీరావుపేట మన వార్త ప్రతినిధి,** గంభీరావుపేట మండల కేంద్రంలోని గంభీరావుపేట లింగన్నపేట మధ్యలో గల బ్రిడ్జిని త్వరగా పనులు పూర్తి చేయాలని శనివారం రోజున అఖిలపక్షం ఆధ్వర్యంలో బ్రిడ్జి వద్ద టెంటు వేసుకొని నిరసన వ్యక్తం చేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ, అన్నీహా మండలాల కంటే మన గంభీరావు పేట మండలం వెనుక బడి ఉంది మాన మండలాన్ని వెనుకకు నెటీస్తున్నారుఅని, రాజకీయా నాయకులు అన్నిహా సమస్యల మీద నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనిహా అన్ని పనులు పెండింగ్ లో నే ఉన్నాయి. ఆర్టీసి బస్ వాగు లో కొట్టుక పోతేహా రాష్ట్ర ప్రజలందరూహా టీవీ లో న్యూస్ పెపర్ లో చూశారు. ఆహా రోజు అందరూ రాజకీయా నాయకులు వచ్చి బ్రిడ్జి తొందర గాహా పూర్తి చేయాలనీ చెప్పి వెళ్ళిపోయారు.హా కానీహా ఇంత వరకు బ్రిడ్జి పనులు పూర్తీ కలేదుఅని, స్వయంగాహా జిల్లా కలెక్టర్ వచ్చి బ్రిడ్జి పనులను తొందర గా పూర్తి చేయాలనీ చెప్పినా, ఎవరు పట్టించుకోవడం లేదు అని, ఇట్టి బ్రిడ్జి పనులు తొందరగా ప్రారంభించి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సంఘటనా స్థలానికి ఎస్ఐ శ్రీకాంత్ వచ్చి అఖిలపక్ష నాయకులను శాంతింప చేసి నిరసన కార్యక్రమాన్ని విరమింప చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు, గౌటే గణేష్, పెద్దూరు పరుశురాం గౌడ్, దోశల చంద్రం, కొక్కు దేవేందర్ యాదవ్, కృష్ణ కాంత్ యాదవ్, గంభీరావుపేట పట్టణ గ్రామ పురోహితుడు రాచర్ల పార్థసారథి శర్మ, దేవేందర్ గౌడ్, శ్రావణ్ యాదవ్, తోపాటు మహిళలు నిరసన కార్యక్రమంలోపెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాన్యశ్రీ కాన్షిరం జయంతి వేడుకలు



**వాజేడు మార్చి 15 మనవార్త** ములుగు జిల్లా వాజేడు మండలం మురుమూరు గ్రామపంచాయతీలో పరిధిలోగల కొప్పుసూరు గ్రామంలో బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్సీరాం జయంతి వేడుకలు మండల ప్రధాన కార్యదర్శి జనగం కేశవరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మండల ఈసీ మెంబర్ కుమ్మరి సరబాబు పలువురు మహిళలను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. జనగం కేశవరావు మాట్లాడుతూ కాంగ్రెస్,బిజెపి ఒక్కటై అంబేద్కర్ ఆశయాలను ఆలోచన విధానాన్ని ప్రక్కన పెడుతున్న అగ్రవర్ణ పార్టీల విధానానికి అనేక ఉద్యమాలు నిర్వహించారని అన్నారు. అత్యంత అతిపెద్దదైన ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో బహుజన్ సమాజ్ పార్టీని స్థాపించి కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సుమారు 100 సైకిళ్లతో యాత్ర చేసి ఇంటింటికి వెళ్లి సైకిల్ బెల్ కొట్టి బహుజన వాదాన్ని ఏనుగు గుర్తును పరిచయం చేసిన అపర భగీరధుడు మాన్యవర్ కాన్షిరాం అని కొనియాడారు.మాయావతి అనే ఒక మహిళను నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా గెలిపించిన గొప్ప చరిత్ర మాన్యశ్రీ కాన్షిరం ది అని అన్నారు. రానున్న రోజుల్లో రాజకీయాలు అన్ని బహుజన వాదం చుట్టే తిరుగుతాయని తెలిపారు.బహుజన్ సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుపై పోటీ చేసిన ప్రతి వ్యక్తికి పంచాయితీ ఆఫీసు నుండి పార్లమెంటు వరకు గెలుపు ఖాయమని కేశవరావు అన్నారు.ఈ కార్యక్రమంలో కావిరి ముత్తయ్య,జనగం మానస,కుమ్మరి గౌరీదేవి, సునీల్,అనిల్,సాకేత్,మోక్షిత శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్యాధికార దిశగా పాయనిద్దాం



**–భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్**

**–ఘనంగా కన్సీరాం 91 వ జయంతి వేడుకలు....**

**వేములవాడ మార్చి 15 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

వేములవాడ శనివారం రోజున మాన్యవర్ కాన్సీరాం 91 వ జయంతి వేడుకలను భీమ్ ఆర్మీ జిల్లా కమిటి తరుపున నంది కామన్ చౌరస్తా లో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది... ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ , మన్యవర్ కన్షిరాం 1934 మార్చి 15 నా పంజాబ్ రాష్ట్రంలో రోపర్ జిల్లా లో చమర్ కులం లో పుట్టి చిన్న నాటి నుండే సామాజిక చరిత్ర అంశాల పైన అవగాహన ఉన్నా వ్యక్తి అని తను చదువు లో ముందు ఉండి అంటూ చేస్తున్న ఉద్యోగములో కుల వివక్ష కు గురిఅయిన సామాజిక అసమానతలకు అంటరాని తనానికి కారణాలు ఏంటి అని తెలుసు కునుడు కోసం మహాత్మాపులే పెరియార్ రామస్వామి,అంబేద్కర్ జీవితాలను వారి ఆలోచన విధానాన్ని చదివి , మరి ముఖ్యంగా బాబా సాహెబ్ అంబేద్కర్ కుల వివక్ష పుస్తకం ద్వారా పూర్తి స్థాయిలో ప్రేరణ పొంది ఈ సామాజిక అసమానతలకు అంబేద్కర్ కోరుకున్న రాజ్యాధికారం సాధించడమే పరిష్కారం మార్గం అని దాని కోసం తన వ్యక్తిగత జీవితాన్ని దూరం పెట్టి తన తల్లి కి ఒక ఉత్తరం రాస్తూ నా మిద ఆశలు పెట్టుకోకాండి ఉత్తరం రాస్తూ, జీవితాంతం ఇంటి మొకం చూడని గొప్ప వ్యక్తి కన్షిరామ్ ని అన్నారు. దేశం లో అధికారంలో ఉన్నా 15 % జనాభా చేతి నుండి నూటికి 85 % ఉన్న సమాజానికి అధికారం అంటకట్టడం కోసం ఓటు మావి – సీట్లు మీవ ఇకపై చెల్లదు అని గర్జించి ఒక ఓటు – ఒక నోటు అనే నినాదం తో ఓటు చైతన్యం తేవడానికి సాంస్కృతిక ,ఆర్థిక ,సామాజిక అంశాల పైన అనేక సైకిలు యాత్రులు చేసినాడు అని, ఎస్సీ ఎస్టీ బీసీ కులాల ఉద్యోగాలను మేల్కొలపడానికి 1971 లో బంసేప్ ను ఏర్పాటు చేసి ఉద్యోగులను చైతన్యం చేసినడు అని ,అలాగే 1984 లో రాజకీయ పార్టీ బీఎస్పీ నీ ఏర్పాటు చేసి దేశం లోనే అతిపెద్ద రాష్ట్రం అయిన ఉత్తర్ ప్రదేశ్ బీఎస్పీ నీ అధికారం లోకి తెచ్చాడని మూడు సార్లు ముఖ్యమంత్రిగా దళిత మహిళ మాయావతికి చేసిన ఘనత మన్యవర్ కన్శిరాం ది అని అన్నారు. అలాంటి మహా నేత ఆశయాలను ఆదర్శంగా తీసుకుని మహనీయులు ఆలోచన విధానములో నడుస్తూ .రానున్న రోజుల్లో గల్లి నుండి ఢిల్లీ వరకు ఓటు చైతన్యం తీసుకస్తూ బహుజన రాజ్యాధికారం దిశగా ముందుకు సాగాలని అన్నారు దీనికి ఎస్సీ ఎస్టీ బీసీ లంత ఎక తాటి పైకి రావాల్సిన అవసరం ఎంతయినా ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో బీఎస్పీ జిల్లా నాయకులు దొబ్బల నరేష్ , కాంగ్రెస్స్ సీనియర్ నాయకులు అవురం సురేష్, ముదిరాజు సంఘం జిల్లా నాయకులు రవికుమార్ ,కన్షిరం ఉత్సవ కమిటీ అధ్యక్షులు దొబ్బల స్వామి , నాయకులు ఆకాశ్,రాజు ,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న ఆలయంలో రేపటి నుంచి శివ కళ్యాణ మహోత్సవం

**–స్వామి వారి కల్యాణ మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి ఈవో వినోద్ రెడ్డి....**

**వేములవాడ మార్చి 15 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

రేపటి నుండి అనగా ఆదివారం ఐదు రోజులపాటు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో శివ కళ్యాణం కన్నుల పండువగా జరగనుందని శనివారం ఒక ప్రకటనలో ఈవో వినోద్ రెడ్డి తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి దివ్య కళ్యాణాన్ని తిలకించి సేవలో తరించాలని కోరారు. ఐదు రోజులపాటు ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఆలయ ఆవరణలో ప్రత్యేకమైన వేదిక ఏర్పాటు చేసి కళ్యాణం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. భక్తులు రానున్న నేపథ్యంలో అన్ని రకాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# శోభాయమానంగా శ్రీవారికి వసంతోత్సవ సేవ...



**–అంగరంగ వైభవంగా వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 15 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్యక్షేత్రంలో శనివారం రోజు ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు స్వామి వారికి పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు తెలిపారు. శనివారం సందర్భంగా స్వర్ణగిరీశున్ని శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు , పసుపు , సుగంధ ద్రవ్యాలతో వేద మంత్రాలతో ఆలయ అర్చకులు వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులను సమర్పించారు. ఉదయం 10:30 లకు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించగా భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. స్వర్ణగిరి క్షేత్రంలో శనివారం రోజు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల నడుమ శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు జాజ్వల్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. భారత దేశంలో స్వర్ణగిరి క్షేత్రంలో తప్ప మరెక్కడా లేని జలనారాయణ స్వామి వారికి శనివారం సందర్భంగా నక్షత్ర హారతిని భక్తుల గోవింద నామ స్మరణల మధ్య సమర్పించారు.ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలియజేశారు.

## జ్ఞాపకశక్తి పెరిగేందుకు విద్యార్థులకు విద్య సలహాలు అందించాలి...



**–యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 15 / మన వార్త జిల్లా ప్రతినిధి**

విద్యార్థులకు జ్ఞాపకశక్తి పెరిగేందుకు మంచి విద్యను , సలహాలు అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం రోజు కలెక్టర్ బీబీనగర్ మండలం జమీలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ సందర్శించి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సపోర్ట్ ఎఫ్ ఎల్ ఎన్ ప్రోగ్రామును ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మంచి సూచనలు , సలహాలు ఇవ్వడం ద్వారా వారికి అవగాహన కలిగి జ్ఞాపకశక్తి పెరిగి చదువులో ముందు ఉంటారన్నారు. విద్యార్థులకు కలెక్టర్ స్వయంగా పలు సలహాలు ఇస్తూ నేర్పించడం జరిగింది. తదుపరి రాకేష్ అనే విద్యార్థిని కలెక్టర్ మ్యాథ్స్ సబ్జెక్టు నుండి సూటి ప్రశ్న వేయగా మంచిగా సమాధానం చెప్పడంతో విద్యార్థి మ్యాథ్స్ లో చాలా చురుకుగా ఉన్నాడని రాకేష్ ను కలెక్టర్ అభినందించారు. విద్యార్థులు అందరూ మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఏసు కుటుంబానికి ఆర్థిక సహాయం



**-అందించిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెనుమల్ల రామకృష్ణారెడ్డి...**

**వాజేడు మార్చి 15 మనవార్త**

వాజేడు మండలం సుందరయ్య కాలనీ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు లక్కీ శెట్టి ఏసు అనారోగ్యంతో అకాల మృతి చెందగా శనివారం రోజున సుందరయ్య కాలనీలోని వారి స్వగృహంలో దశదిన కర్మలకు హాజరైన వాజేడు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెనుమల్లు రామకృష్ణారెడ్డి 8 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. బిఆర్ఎస్ పార్టీ మీకు మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని వాళ్ళ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పినారు. ఏసు కుటుంబాన్ని పరామర్శించిన వారిలో పార్టీ నాయకులు పాయం జానకి రమణ,నాంపల్లి లక్ష్మీనారాయణ,ముత్తేబోయిన గిరిబాబు,మొడం నాగరాజు, పొడపాటి ముత్తయ్య,దనిశెట్టి కేదారేశ్వర్,ముత్తేబోయిన శ్రీను,స్థానిక బిఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కులం కన్నా గుణం గొప్పది...



**-మతం కన్నా మానవత్వంగొప్పది అంటున్నాడు ఓదెల నరేష్**

**-గర్షకుర్తి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు మైత్రి ఛానల్ న్యూస్ యాంకర్..**

**-అల్లాడి రాధికను ఆహ్వానించిన వికలాంగుడు ఓదెల నరేష్...**

**గంగాధర మండలం మార్చి 15 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్షకుర్తి గ్రామానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ మైత్రి ఛానల్ రాధికక్కపై ప్రేమాభిమానంతో గర్శకుర్తి శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు తప్పకుండా రావాలని చెప్పడం తో నాపై అభిమానంతో శనివారం రోజున కోరిన కోరికలు తీర్చే స్వయంభు వెంకటేశ్వర స్వామి వారిని అల్లాడి రాధిక దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులచే ఆశీర్వచనం తీసుకున్నారు. బ్రహ్మోత్సవాలకు రావడం వల్ల ఓదెల నరేష్ కి చాలా సంతోషంగా ఉందని అంటున్నారు. తదనంతరం శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించిన ఓదెల నరేష్ ఈ సంవత్సరం కూడా వెంకటేశ్వర స్వామి వారిని రాధిక దర్శించుకున్నారు. ఆ వెంకటేశ్వర స్వామి కోరిన కోరికలు తప్పకుండా నెరవేరాలని ప్రతి సంవత్సరం మా గ్రామంలో జరిగే బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని వారు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్న మీ తమ్ముడు ఓదెల నరేష్.

# అదుపుతప్పితే అంతే సంగతులు...



**గంభీరావుపేట మార్చి 15 మన వార్త ప్రతినిధి**

మండల కేంద్రంలోని గంభీరావుపేట మరియు సిద్దిపేట ప్రధాన రహదారి అయినటువంటి, నిత్యం మూడు జిల్లాలకు ప్రధాన రహదారి అయినటువంటి రోడ్డు పైన వర్షాకాలం వర్షాలకు రోడ్డు కొట్టుకుపోయింది, చూసి చూడనట్టు పోతున్న ఆర్ఎంపి అధికారులు, ఈ రోడ్డుపైన దాదాపు పది పదిహేను మంది యాక్సిడెంట్ అయినవి కుటుంబాలు రోడ్డున పడ్డది అయినా రోడ్డు గుంతగా మారి 2 3 సంవత్సరాలు గడుస్తున్న కుంత పూడ్చుడం లేదు ఒకవేళ అదుపుతప్పి తే అంతే సంగతులు, ప్రాణాలు పోవడమే, చూసి చూడనట్టు ఆర్ఎంపీ అధికారులు పట్టించుకోకపోవడం ఎంతో దారుణమని ప్రజలు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా లింగన్నపేట వాగు పైన ఉన్నటువంటి గుంతను పూడ్చారని ప్రజలు కోరుకుంటున్నారు, లేకపోతే గొంతులో పడి ప్రజలు మరణించే అవకాశం ఉన్నదని చెప్పారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి



**-ఎన్యూజే (ఐ) అధర్యంలో తహశీసిల్దార్ కు వినతి**

**వేములవాడ, మార్చి 15, ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఎన్యూజే (ఐ) ప్రెస్ క్లబ్ అధర్యంలో శనివారం తహశీసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేములవాడలో గత పదేళ్లుగా పని చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేవని, గత పదేళ్లుగా వివిధ పత్రికలలో పనిచేస్తూ అక్రిడిటేషన్లు ఐడీ కార్డులు కలిగివున్నారని తెలిపారు. గతంలో కొంతమందికి అక్రిడిటేషన్లు కలిగివుండి, ప్రస్తుతం అక్రిడిటేషన్లు లేవని, అయినప్పటికీ పత్రికా సంస్థల ఐడీ కార్డులతో పాత్రికేయ వృత్తిలో చాలా కాలం నుండి కొనసాగుతున్నారని అన్నారు. వేములవాడలో ఇప్పటి వరకు ఇళ్ల స్థలాలు రాని జర్నలిస్టులకు ప్రభుత్వ భూమిని పంపిణీ చేయాల్సిందిగా కోరారు. జర్నలిస్టులందరూ తగిన ఆర్థిక స్తోమత కలిగిన వారు కాకపోవడంతో పాటు చిన్న పత్రికల పాత్రికేయులుగా ఉంటూ స్వంత స్థలం లేక స్వంత ఇంటిని కూడా నిర్మించుకోలేక అద్దె ఇళ్లలో ఉంటూ జీవిస్తున్నారుని, ఈ విషయాన్ని గుర్తించి వారందరికీ అక్రిడిటేషన్ కార్డులతో సంబంధం లేకుండా ఇంటి నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా టియుజెఐ అధ్యక్షుడు కొల్లూరి శ్రీనివాస్, వేములవాడ ఎన్యుజెఐ అధ్యక్షుడు కోడం కనకయ్య, ఏనుగుల శ్రీనివాస్, దూస రాజేందర్, చిలుక దేవదాస్, గున్నాల నరేష్, గుడిసె హరీష్, నుక సంతోష్, చిట్టిమల్ల చంద్రశేఖర్, నర్సింగోజు రామ్ కిషన్, కోలగాని చందు, రాగుల రాంప్రసాద్, జక్కుల మహేష్, కార్తీక్, చౌటుపల్లి వేణు, కోడం సురేష్, సుల్తాన్ శేఖర్, చందనం ప్రవీణ్, నరసయ్య, చిలుక బాబు, తాటిపల్లి స్వామితో తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బటి ప్రవీణ్ ను సన్మానం చేసిన 1993- 1994 పూర్వ విద్యార్థులు



**గంగాధర మండలం మార్చి 15 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గ ర్శకుర్తి గ్రామం శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో 93- 94 పూర్వ విద్యార్థులు మన వార్త రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి దెబ్బటి ప్రవీణ్ ను ఘనంగా సన్మానించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి సేవ చేస్తున్న 93-94 బ్యాచ్ని దెబ్బటి ప్రవీణ్ అభినందించాడు. నన్ను గుర్తించి నాకు సన్మానం చేసినందుకు 93 -94 బ్యాచ్ కి కృతజ్ఞతలు తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, తిరుపతి, నాగేష్, గణేష్, బాలాజీ, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# సృష్టికి మూలం స్త్రీ ఆ శక్తిని కాపాడుకుందాం...



**చేయూత ఫౌండేషన్ చైర్మన్ వాకిటి రాంరెడ్డి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 15 / మన వార్త జిల్లా ప్రతినిధి**

సృష్టిలో స్త్రీ శక్తి ఉన్నతమైనదని ప్రకృతికి మరోపేరు స్త్రీ అని అమ్మను పూజించి , ఆలీని ప్రేమించి , కూతురుని దీవించి , ముఖ్యంగా స్త్రీని గౌరవించలని ప్రముఖ కవి చేయూత ఫౌండేషన్ చెర్మన్ పుడమి రత్న అవార్డు గ్రహిత వాకిటి రామ్ రెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం రోజు పులిగిల్ల గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ ప్రత్యేక అధికారిని సంధ్య , సెక్రటరి సైదులు అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ , కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ , పాలేర్ల నరసింహ్మా సౌజన్యంతో ముప్పైమూడు మహిళా ఉద్యోగినిలకు శాలువాలతో నారి శక్తి పురస్కారంతో మెమెంటోలను అందించి శాలువాలతో ఘణంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారిని సంధ్య మాట్లడుతూ మా సేవలను గుర్తించి స్వచ్చంద సంస్థలు గ్రామంలోని వివిద రంగాలలో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందిని ఇంత గొప్పగా సన్మానించడం ఆనందం కలిగిందని పేర్కొంటు , స్వచ్ఛంధ సంస్థల నిర్వహకులు వాకిటి రామ్ రెడ్డి చంద్రకళ వెంకట్ రాంరెడ్డి , పాలేర్ల నరసింహ్మా కృత్ఙతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు జక్క వెంకట్ రెడ్డి , కొమ్మిడి లక్ష్మ రెడ్డి , మాజీ ఎం పి టి సి బండారి ఎల్లయ్య , కారోబార్ పైళ్ల గణపతి రెడ్డి , పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలు మాధవి , హైమవతి , పల్లెదావఖానా ఎ యన్ యం స్వరూప , అంగన్వాడి సిబ్బంది , ఆశ వర్కర్లు , ఫీల్డ్ అసిస్టెంట్ మాలతి , మల్లారెడ్డి , దొడ్డి బిక్షపతి , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ పేజ్ 3 నూతన కమిటీ నియామకం



**మేడ్చల్ మల్కాజ్గిరి మార్చ్ 15 మన వార్త**

జవహర్ నగర్ పేజ్ 3 లో ఉన్న 620 ప్లాట్లకు గాను నూతన కమిటీ నియామకం ఏఈ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడుగా ఆసిఫ్,జనరల్ సెక్రటరీగా గణేష్, ఉపాధ్యక్షుడు గిరిధర్, ట్రెజరర్ గా జావేద్, జాయింట్ సెక్రటరీగా బాలరాజును ఎన్నుకున్నారు. దీంతో పాటు యూత్ కమిటీని ఏర్పాటు చేశారు. నూతన యూత్ అధ్యక్షుడుగా సుధాకర్ నాయక్ ను, జనరల్ సెక్రటరీగా ప్రసాద్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నుకోబడిన నూతన కమిటీ సభ్యులు జవహర్ నగర్ పేజ్ 3 కాలనీ అభివృద్ధికి,మెరుగైన సౌకర్యాల కల్పనకు పాటుపడతామని చెప్పారు.

# ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం...




**జమ్మికుంట, మార్చి 15( మన వార్త ప్రతినిధి):**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకున్నారు. జమ్మికుంట పట్టణంలోనీ కొత్త పెల్లిలో గల స్పందన అనాధ ఆశ్రమంలో శనివారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వలిపిరెడ్డి సరోజ మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో మహిళ సంక్షేమానికి 20 శాతం నిధులు కేటాయించాలని కోరారు. మహిళల హక్కులు మహిళలపై జరుగుతున్న అరాచకాలు అభివృద్ధి గూర్చి మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వలిపీ రెడ్డి సరోజ, నారగోని కాకతీయ వలిపిరెడ్డి లక్ష్మి , శనిగరపు లత వనం శారద వడ్లూరి రజిత పబ్బు మల్లిక డి సునీత లక్ష్మి శ్రీభానులత మేరి నమిత సుమలత శారద తదితరులు పాల్గొన్నారు.